# సంఖ్యా కాండము 28వ అధ్యాయము

## దహనబలి, దాని నైవేద్యము పానార్పణము

1 యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 – నీవు ఇశ్రాయేలీయులకు ఈలాగు ఆజ్ఞాపించుము – నాకు సువాసన కలుగుటకై మీరు హోమరూపములుగా నాకు అర్పించు ఆహారమును నియామక కాలమున నాయొద్దకు తెచ్చుటకు జాగ్రత్తపడవలెను. 3మరియు నీవు వారికీలాగు ఆజ్ఞాపించుము–మీరు యెహోవాకు నిత్యమైన దహనబలి రూపముగా ప్రతిదినము నిర్దోషమైన యేడాదివగు రెండు మగ గొఱ్ఱెపిల్లలను అర్పివవలెను. 4 వాటిలో ఒక గొఱ్ఱెపిల్లను ఉదయమందు అర్పించి సాయంకాలమందు రెండవదానిని అర్పింపవలెను. 5 దంచితీసిన మూడు పళ్లలోనిది పావునూనెతో కలుపబడిన తూమెడు పిండిలో పదియవవంతు నైవేద్యము చేయవలెను. 6 అది యెహోవాకు ఇంపైన సువాసనగల హోమముగా సీనాయికొండ మీద నియమింపబడిన నిత్యమైన దహనబలి. 7 ఆ మొదటి గొఱ్ఱెపిల్లతో అర్పింపవలసిన పానార్పణము ముప్పావు; పరిశుద్ధస్థలములో మద్యమును యెహోవాకు పానార్పణముగా పోయింపవలెను. 8 ఉదయ నైవేద్యమును దాని పానార్పణమును అర్పించినట్లు యెహోవాకు ఇంపైన సువానగల హోమముగా ఆ రెండవ గొఱ్ఱెపిల్లను సాయంకాలమందు అర్పింపవలెను.

**Numbers 28** : ***Offerings, The daily sacrifice.*** 28:1 And the LORD spake unto Moses, saying, 28:2 Command the children of Israel, and say unto them, My offering, *and* my bread for my sacrifices made by fire, *for* a sweet savour unto me, shall ye observe to offer unto me in their due season. 28:3 And thou shalt say unto them, This is the offering made by fire which ye shall offer unto the LORD; two lambs of the first year without spot day by day, *for* a continual burnt offering. 28:4 The one lamb shalt thou offer in the morning, and the other lamb shalt thou offer at even; 28:5 And a tenth *part* of an ephah of flour for a meat offering, mingled with the fourth *part* of an hin of beaten oil. 28:6 *It is* a continual burnt offering, which was ordained in mount Sinai for a sweet savour, a sacrifice made by fire unto the LORD. 28:7 And the drink offering thereof *shall be* the fourth *part* of an hin for the one lamb: in the holy *place* shalt thou cause the strong wine to be poured unto the LORD *for* a drink offering. 28:8 And the other lamb shalt thou offer at even: as the meat offering of the morning, and as the drink offering thereof, thou shalt offer *it,* a sacrifice made by fire, of a sweet savour unto the LORD.

## నెలనెలకు మొదటి దినమున యెహోవాకు దహనబలి

9 విశ్రాంతి దినమున నిర్దోషమైన యేడాదివగు రెండు గొఱ్ఱెపిల్లలను నైవేద్యరూపముగాను, దాని పానార్పణముగాను నూనెతో కలపబడిన తూమెడు పిండిలో రెండు పదియవంతులను అర్పింపవలెను. 10 నిత్యమైన దహనబలియు దాని పానార్పణమునుగాక యిది ప్రతి విశ్రాంతి దినమున చేయవలసిన దహనబలి. 11 నెలనెలకు మొదటి దినమున యెహోవాకు దహనబలి అర్పించవలెను. రెండు కోడెదూడలను ఒక పొట్టేలును నిర్దోషమైన యేడాదివగు ఏడు గొఱ్ఱెపిల్లలను వాటిలో ప్రతి కోడెదూడతోను, 12 నూనెతో కలుపబడిన తూమెడు పిండిలో మూడు పదియవ వంతులను నైవేద్యముగాను ఒక్కొక్క పొట్టేలుతోను, నూనెతో కలుపబడిన తూమెడు పిండిలో రెండు పదియవంతులను నైవద్యేముగాను, ఒక్కొక్క గొఱ్ఱెపిల్లతో నూనెతో కలుపబడిన తూమెడు పిండిలో నొక పదియవవంతును నైవద్యేముగాను చేయవలెను. 13అది యెహోవాకు ఇంపైన సువాసనగల దహనబలి. 14 వాటి పానార్పణములు ఒక్కొక్క కోడెతో పడిన్నర ద్రాక్షారసమును పొట్టేలుతో పడియు గొఱ్ఱెపిల్లతో ముప్పావును ఉండవలెను. ఇది సంవత్సరములో మాస మాసమునకు జరుగవలసిన దహనబలి. 15 నిత్యమైన దహనబలియు దాని పానార్పణమునుగాక యొక మేక పిల్లను పాపపరిహారార్థబలిగా యెహోవాకు అర్పించవలెను.

***The offering on the sabbath and new moons.*** 28:9 And on the sabbath day two lambs of the first year without spot, and two tenth deals of flour *for* a meat offering, mingled with oil, and the drink offering thereof: 28:10 *This is* the burnt offering of every sabbath, beside the continual burnt offering, and his drink offering. 28:11 And in the beginnings of your months ye shall offer a burnt offering unto the LORD; two young bullocks, and one ram, seven lambs of the first year without spot; 28:12 And three tenth deals of flour *for* a meat offering, mingled with oil, for one bullock; and two tenth deals of flour *for* a meat offering, mingled with oil, for one ram; 28:13 And a several tenth deal of flour mingled with oil *for* a meat offering unto one lamb; *for* a burnt offering of a sweet savour, a sacrifice made by fire unto the LORD. 28:14 And their drink offerings shall be half an hin of wine unto a bullock, and the third *part* of an hin unto a ram, and a fourth *part* of an hin unto a lamb: this *is* the burnt offering of every month throughout the months of the year. 28:15 And one kid of the goats for a sin offering unto the LORD shall be offered, beside the continual burnt offering, and his drink offering.

## పస్కా పండుగ ప్రథమ ఫలముల పండుగదినమున అర్పింపవలసిన అర్పణలు

16 మొదటినెల పదునాలుగవ దినము యెహోవాకు పస్కా పండుగ. 17 ఆ నెల పదునయిదవ దినము పండుగ జరుగును.
ఏడు దినములు పొంగని భక్ష్యములనే తినవలెను. 18 మొదటి దినమున పరిశుద్ధ సంఘము కూడవలెను. అందులో మీరు జీవనోపాధి
యైన పనులేమియు చేయకూడదు 19 అయితే యెహోవాకు దహనబలిగా మీరు రెండు కోడెదూడలను ఒక పొట్టేలును ఏడాదివగు
ఏడు మగ గొఱ్ఱెపిల్లలను అర్పింపవలెను. అవి మీకు కలిగిన వాటిలో నిర్దోషమైనవై యుండవలెను. 20 వాటి నైవేద్యము నూనెతో కలప
బడిన గోధుమల పిండి. 21 ఒక్కొక్క కోడెతో తూములో మూడు పదియవ వంతులను, పొట్టేలుతో రెండుపదియవవంతులను, ఆ యేడు
గొఱ్ఱెపిల్లలలో ఒక్కొక్క గొఱ్ఱెపిల్లతో ఒక్కొక్క పదియవంతును 22 మీకు ప్రాయశ్చిత్తము కలుగుటకై పాపపరిహారార్థబలిగా ఒక మేకను
అర్పింపవలెను. 23 ఉదయమున మీరు అర్పించు నిత్యమైన దహనబలిగా వీటిని మీరు అర్పింవలెను. 24అట్లే ఆ యేడు దినములలో
ప్రతిదినము యెహోవాకు ఇంపైన సువాసగల హోమద్రవ్యమును ఆహారముగా అర్పించవలెను. నిత్యమైన దహనబలియు దాని పానా
ర్పణమును గాక దానిని అర్పించవలెను. 25 ఏడవ దినమున పరిశుద్ధసంఘము కూడవలెను. ఆ దినమున మీరు జీవనోపాధియైన
పనులేమియు చేయకూడదు.26 మరియు ప్రథమ ఫలములను అర్పించు దినము, అనగావారములపండుగదినమున మీరు యెహోవాకు
క్రొత్త పంటలో నైవేద్యము తెచ్చునప్పుడు మీరు పరిశుద్ధ సంఘముగా కూడవలెను. నాడు మీరు జీవనోపాధియైన పనులేమియు చేయ
కూడదు. 27 యెహోవాకు ఇంపైన సువాసనగల దహనబలిగా మీరు రెండు కోడెదూడలను ఒక పొట్టేలును ఏడాదివైన యేడు మగ
గొఱ్ఱెపిల్లలను వాటికి నైవేద్యముగా ప్రతి కోడెదూడతోను 28 నూనె కలపబడి తూమెడు పిండిలో మూడు పదియవ వంతులను, ప్రతి
పొట్టేలుతో రెండు పదియవంతులను 29 ఆ యేడు గొఱ్ఱెపిల్లలో ఒక్కొక్క పిల్లతో ఒక్కొక్క పదియవవంతును 30 మీ నిమిత్తము
ప్రాయశ్చిత్తము చేయబడుటకై యొక మేకపిల్లను అర్పింపవలెను. 31 నిత్యమైన దహనబలియు దాని నైవేద్యమునుగాక వాటిని వాటి
పానార్పణములను అర్పింపవలెను. అవి నిర్దోషములుగా నుండవలెను.

***Offerings at the passover, and on the day of first-fruits.*** 28:16 And in the fourteenth day of the first month *is* the passover of the LORD. 28:17 And in the fifteenth day of this month *is* the feast: seven days shall unleavened bread be eaten. 28:18 In the first day *shall be* an holy convocation; ye shall do no manner of servile work *therein:* 28:19 But ye shall offer a sacrifice made by fire *for* a burnt offering unto the LORD; two young bullocks, and one ram, and seven lambs of the first year: they shall be unto you without blemish: 28:20 And their meat offering *shall be of* flour mingled with oil: three tenth deals shall ye offer for a bullock, and two tenth deals for a ram; 28:21 A several tenth deal shalt thou offer for every lamb, throughout the seven lambs: 28:22 And one goat *for* a sin offering, to make an atonement for you. 28:23 Ye shall offer these beside the burnt offering in the morning, which *is* for a continual burnt offering. 28:24 After this manner ye shall offer daily, throughout the seven days, the meat of the sacrifice made by fire, of a sweet savour unto the LORD: it shall be offered beside the continual burnt offering, and his drink offering. 28:25 And on the seventh day ye shall have an holy convocation; ye shall do no servile work. 28:26 Also in the day of the firstfruits, when ye bring a new meat offering unto the LORD, after your weeks *be out,* ye shall have an holy convocation; ye shall do no servile work: 28:27 But ye shall offer the burnt offering for a sweet savour unto the LORD; two young bullocks, one ram, seven lambs of the first year; 28:28 And their meat offering of flour mingled with oil, three tenth deals unto one bullock, two tenth deals unto one ram, 28:29 A several tenth deal unto one lamb, throughout the seven lambs; 28:30 *And* one kid of the goats, to make an atonement for you. 28:31 Ye shall offer *them* beside the continual burnt offering, and his meat offering, (they shall be unto you without blemish) and their drink offerings.